జూపిటర్ వారి

సంతోషం



1 రాజశ్రీ రిలీజ్

★ పాత్రధారులు ★

శ్రీమతి అంజలీదేవి	..	అమృతం
,, జమున	..	సరస
,, రాజసులోచన	..	శాంత కుమార్
,, రాజరత్నం	..	రాధాబాయి
,, కమలాబాయి	..	గంగ
శ్రీయుత ఎన్. టి. రామారావు	..	ఆనంద్, పరమానంద్, వకీలు
,, ఆర్. నాగేంద్రరావు	..	దయానిధి
,, కె. జగ్గయ్య	..	మదనమోహన్
,, రేలంగి	..	పర్వతాలు
,, రామశర్మ	..	మూర్తి
,, కుటుంబరావు	..	అవతారం
,, వడ్లమాని విశ్వనాథం	..	సుందరయ్య
,, జి. నారాయణరావు	..	డాక్టర్
,, ఆడ్డాల	..	సాహుకారు

ఇంకా వంగర వెంకటసుబ్బయ్య, పొడిలి కృష్ణమూర్తి, కె. వి. ఎస్. శర్మ, బొడ్డపాటి కృష్ణారావు, ఎ. రామనాథశాస్త్రి, సుబ్రహ్మణ్యచౌదరి, కె. వి. సుబ్బారావు, బౌనా, తాతాచారి, ఎల్. ఆర్. మొదలియార్ మొదలగువారు

★

డ్యాన్సులు : శ్రీమతి రాగిణి, మిస్. హెలెన్ (బొంబాయి)

★

నేపథ్య గాయకులు :

శ్రీమతి జిక్కి (కృష్ణవేణి) సుశీల, శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, పి. నాగేశ్వరరావు, వెంకటేశ్, రఘునాథ ఫణిగ్రాహి.

★ సంతోషం ★

— కథాసంగ్రహము —

ఆనంద్ సుందరయ్యా కొడుకు - కొడుకు చదువుకోసం సుందరయ్యా, ఆవూళ్ళోనే, శ్రీమంతుడు, జమీందారు అయిన దయానిధి దగ్గర, తన ఇల్లు కుదవబెట్టి, అప్పులు చేశాడు. ఈ విషయం ఆనంద్‌కి తెలియకూడదని, పదేళ్లు తన కొడుకుని పొరుగూరిలో చదివించాడు సుందరయ్యా. ఆనంద్, బి. యల్. ప్యాసై, తండ్రిని చూడాలని దీపావళి పండుగకు, యింటికి తిరి గొస్తున్నాడు. ప్రయోజకుడై వస్తూన్న కొడుకుని చూచుకునే సంతోష సమయం వచ్చినందుకు, సుందరయ్యా హృదయంలో ఆనందదీపాలు వెలుగుతున్నయ్.

ఆనందు యింటికి రాకముందే దయానిధి తనబాకీ వసూలుకోసం సుందరయ్యా ఇల్లు జప్తుచేసి, వేలంలో కొనేశాడు. పెద్దలు సంపాదించిన కొంపతోబాటు తన ఆత్మాభిమానంకూడా అమ్ముడుపోయిందని, సుందరయ్యా ఆత్మహత్య చేసుకున్నాడు.

రైలుదిగి వస్తూ, ఆనంద్ తన బాల్యమిత్రుడైన మోహన్‌ని దారిలో కలుసుకుని, మాటా మంతీ ముచ్చటించుకొంటూ యిల్లు చేరాడు. గడపలో కాలు పెట్టగానే తండ్రిశవాన్ని కౌగలించుకోవలసిన గతి ఆనందుకు పట్టింది. తండ్రి వ్రాసిన కడసారి ఉత్తరంవల్ల, దయానిధి సుందరయ్యాని నమ్మించి చేసిన ద్రోహం అర్థమయింది.

తనతండ్రి ఆత్మహత్యకు కారణభూతుడైన దయానిధిమీద పగ సాధించాలని, ఆనందు బుర్రలో కత్తులదెయ్యం తాండవించింది. "ఈ విరోధిని చంపినందువల్ల, చనిపోయిన నీ తండ్రి బ్రతికిరాడు. పగవానిలోవున్న రాక్షసత్వాన్ని నిర్మూలించి, మానవులందరూ ఒకే సమాజానికి చెందినవారనే సత్యాన్ని నిరూపించడమే ఉత్తమలక్షణమని" మోహన్ ఆనంద్‌కు హితవు బోధించాడు. సన్మిత్రుని సలహా ఆనంద్‌ను సన్మార్గంలోకి మరలించింది. కాని ఆనంద్‌కు మనశ్శాంతి చేకూరలేదు. ఆత్మశాంతకోసం, దేవాలయానికి వెళ్ళి భగవంతుణ్ణి అర్థించాడు.

ప్లీడరీ ప్యాసైనా, పట్టాపొందడానికి ఆనంద్‌దగ్గిర డబ్బు లేకపోయింది. ఉద్యోగంకోసం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయినాయి. నిత్యజీవనమే కష్టమైపోయింది. భుక్తికోసం ఆనంద్ ఒక ఫ్యాక్టరీలో కూలీగా, కుదిరాడు.

కాయకష్టంచేసి సంపాదించినడబ్బు, దేవుడికి ధూపదీప నైవేద్యాలకింద ఖర్చుచేశాడు. తిండికోసం అప్పులుచేశాడు. గోరుచుట్టుమీద రోకటిపోటన్నట్లు వరదలవల్ల, ఆ గ్రామస్థులకు ఆనంద్‌కు అకలితో అల్లాడిపోవలసిన యోగం పట్టింది. ఇదే అదునని, దయానిధి, నిల్వచేసిన ధాన్యం, పెచ్చు ధరకి అమ్మించి లక్షలు గడించాడు. ఫ్యాక్టరీ కొనేశాడు. దేవుడికి బంగారు కిరీటం ముడుపు చెల్లించి ఆడంబరంగా పూజలు చేయించాడు. ఆనంద్‌కీసంగతి తెలిసింది. అప్పులవాళ్ళ అవమానంతో, నిరుద్యోగంతో, అకలి మంటలతో అలమటిస్తున్న ఆనంద్, ఈ అన్యాయం భరించలేకపోయాడు. నమ్మిన వారిని దేవుడు నయవంచన చేశాడని, ఆగ్రహావేశంతో ఆలయానికివెళ్ళి, దేవుడి సన్నిధిని తన అక్కసు వెళ్ళబోసుకున్నాడు. దేవుణ్ణి నమ్మేకంటే, స్వశక్తిమీద ఆధారపడి, తండ్రి ఆత్మకు శాంతి చేకూర్చడం మంచిదనే నిశ్చయంతో, ఆనంద్ అర్ధరాత్రి, దయానిధిని చంపడానికి అతనియింట్లో ప్రవేశించాడు. పెంపుడుకుక్క మొరుగుడు విని, పారిపోతున్న ఆనందుని, దయానిధి సేవకులు వెంట తరిమారు. ఆనంద్ ఊరిబయటకి పారిపోయాడు. ఆనంద్‌ని వెతుకుతూ మోహన్ ఆ సమయానికి అక్కడికే వచ్చాడు. జరిగిన సంగతి విని, ఆనంద్‌ని రక్షించటానికి దాక్కునేచోటు నిర్దేశించాడు. దయానిధి నౌకర్లని, మారుదారికి దౌడుతీయించాడు.

ఆనందున్న నీళ్ళులేని దిగుడుబావిదగ్గరకి మోహన్ వచ్చాడు. అక్కడో సంచీమూట దొరికింది. ఏదో పెన్నిధి దొరికిందన్న పరమానందంతో సంచి మూతిని విప్పారు. శవం బయట పడింది. ఆ శవంజేబులో దొరికిన డైరీ వల్ల, అతడో జమీందారనీ, పేరు పరమానందనీ, పదేళ్ళతర్వాత ఇంగ్లాండు నుంచి స్వదేశం తిరిగి వస్తున్నాడనీ తెలుసుకున్నారు. ప్రేతనాథుని పోలికలు అచ్చుగుద్దినట్టు ఆనందుకు సరిపోయాయి. మిత్రులిద్దరూ ప్లాన్‌వేశారు. ఆనందే పరమానందన్న పేరుతో, అప్పుడే ఇంగ్లాండునుంచి దిగిన దొరల వేషాలతో అతనియిల్లు చేరారు. అంధురాలైన తల్లి రాధాబాయి, తనకొడుకు పరమానందే వచ్చాడని సంతోషంతో స్వాగతం యిచ్చింది. కొడుకు చల్లగా యింటికి తిరిగొచ్చినందుకు వేడుక తేనీటివిందు ఏర్పాటుచేసింది. టీ పార్టీ ఆహ్వానపత్రిక అందుకున్న దయానిధి తన కూతురు సరసతో హాజరయ్యాడు. సరసని పరమానందుకిచ్చి వివాహం చెయ్యడానికి ముహూర్తంకూడ స్థిరపరచుకున్నాడు దయానిధి.

అతి వైభవంగా వివాహం జరిగింది. ఆనంద విలాస్ జమీందారుని పెండ్లాడానని సరసాదేవీ, అల్లుడుగా చేసుకున్నానని దయానిధీ సంతోషసాగరంలో ఓలలాడారు. విరోధి కూతుర్ని వివాహం చేసుకున్నందుకు ఆనంద్ వికలచిత్తుడయ్యాడు. ప్రయివేటు సెక్రటరీ, మోహన్ భావికర్తవ్యం ఆనంద్‌కు

వ్యక్తీకరించాడు. దయానిధిని వంచించడానికి, అతని పరువు ప్రతిష్టలు పదట పరచడానికి, మామగారింట్లోనే మకాం పెట్టాడు పరమానంద్.

సరసాదేవితో సంతోషంగా సంసారం సాగించడానికి బదులు, పరమానంద్ ప్రతీకారదీక్షతో, నానావిధాలా రభసచేసి, ఆమెను కన్నీళ్లు కార్పించి, తద్వారా మామగారి విత్తం గుంజడం ప్రారంభించాడు. మామగారి గౌరవాన్ని మట్టిపాలుచేశాడు. దయానిధిని బికారుల సరసని కూర్చోబెట్టాడు. నిలువ నీడలేని పేదప్రజలకి, వసతిగృహ నిర్మాణానికి ఏభైవేల విరాళం, యివ్వడానికి తన మామ అంగీకరించినట్లు పెద్దల సభలో ప్రకటించి కట్టించాడు.

అల్లుడు చేసే ఆ తాయి పనులకు దయానిధి మనస్సు మథనపడ సాగింది. అగ్గిమీద గుగ్గిలం అన్నట్టు దయానిధి కొడుకు మూర్తి, తమ యింటి దాసీపిల్ల అమృతంతో సాగిస్తున్న ప్రేమసమాచారం చెప్పి, మోహన్ దయానిధికి ధూపంవేశాడు. కొడుకుచేసే పరువుతక్కువ పనికి తోకతొక్కిన త్రాచురీతిగా దయానిధి మండిపడి, మూర్తిని యింట్లోంచి గెంటేశాడు. అమృతానికి ధైర్యం చెప్పి మూర్తి పట్నం వెళ్ళిపోయాడు.

ఈలోగా దయానిధి అమృతం యిల్లు తగులబెట్టించాడు. పట్నంలో ఓ మిల్లులో ఉద్యోగం సంపాదించుకొని మూర్తి తిరిగి వచ్చాడు. అమృతం అగ్నిలో దగ్ధమైపోయిందని తెలిసింది. మూర్తికి జీవితంమీద విరక్తి కలిగింది. ఆత్మశాంతికోసం హరిహరదాస్ ఆశ్రమంలో శిష్యుడుగా జేరాడు.

పరమానంద్ సరసని తండ్రినుంచి వేరుచేసి తీసుకుపోయాడు. ఆగర్భ శ్రీమంతురాలై, అతి సుకుమారంగా పెరిగిన సరసాదేవి తల తిరుగుడురోగం వదిలించడానికి ఓ శిక్షాశిబిరం ఏర్పాటుచేశాడు పరమానంద్.

లోకాన్ని చావగొడితే లోకం సలాం పెడుతుందన్న అహంభావంతో అంతవరకూ ప్రవర్తించిన సరసాదేవి, భర్తే సాధ్వికి ప్రత్యక్షదైవం అన్న సత్యాన్ని గ్రహించిందా? ఆశ్రమంలో చేరిన మూర్తికి చిత్తశాంతి లభించిందా? అమృతం నిజంగా మరణించిందా? పరమానంద్ పంతం నెగ్గిందా? దయానిధిలో మార్పు కలిగిందా? వివరాలకు వెండితెరమీద చూడండి.

—★ పా ట లు ★—

1. సరస డ్యాన్సుపాట :

నవ్వవోయి రాజా . రాజా !
నవయౌవ్వనము . ఓ నాజీరాజా !
పకపకలాడే బ్రతుకే సఫలమోయి రాజా ! ॥న॥

విర పూసే పూవుల వోలె
విందులయే వెన్నెల వోలె
హొరుఘనే నీరధి తేలె
తరగలపై నురుగుల వోలె
పకపకలాడే బ్రతుకే సఫలమోయి రాజా! ॥న॥

ఏలరా యాతీరుగా కన్నీరుగా కూలగనేరా ?
చిమ్మని యే చీకటి లోన
కమ్మని లే వెన్నెలలోన
సంబరము వాడవోయి
అంబరాల తార వోలె
పకపకలాడే బ్రతుకే సఫలమోయి రాజా ! ॥న॥

2. భక్తుని పాట :

సాకీ : రారా జీవా శ్రీహరి దరిచేరరా, వగ వీడరా
ఆలించి పాలించే లోకనాధుని శరణు వేడరా..

పల్లవి : నిలుపరా మదిలోన హరిని
నిరామయుని, దయాపరుని ॥ని॥

చరణం : పిలచిన పలికేదేవుని మరచీ దేవుళ్ళాడేవేరా..!
తరించేవురా మూఢజీవా వరదుని దాపుచేర....
ఓ జీవా వరదుని దాపుచేరా !
చీకటిలోన చిందులుమాని, వెలుగు చూడవేరా....! ॥ని॥

ఇహలోకపు బంధాలను తెంచే ఈశుడు ఈ ప్రభువేరా....!
మదిలోపలి వెతలు తీర, కోరికలు నెరవేర
ఏకాలానికి తరుణోపాయం రామనామ స్మరణేరా..! ॥ని॥

3. ఆనంద్ (నేపథ్యం)

ఎటులా బ్రతికేనో - నేను
జాతే లేని భువిలోన ॥ఎ॥

ధనముల తూగే శీలవిహీనులు
దీనుల రాచీ, సిరిదోచీ - తమ
బానిస చేసీ మురిసేరే,
సిరిగల వారి సేవలకన్నా
నరకమే పేదకు సుఖమేమో.... ॥ఎ॥

దీనులపాలిటి దిక్కనుచు
దేవుని నమ్మి కొలిచాను
పస్తుపడి నా జీవితమె
పూజలకై వెలపోశాను ॥ఎ॥

కాటిని కట్టెలు కొట్టాను
మూటల నెన్నో మోశాను
గుండియలు పగిలేలాగున - పెను
బండలు బ్రద్దలు కొట్టాను
పస్తుపడి హరి పూజలకు
బ్రతుకే వ్యర్థము చేశాను ॥ఎ॥

4. గోపికా [నృత్యా] గీతం :

రాధ : యమునా వాటికి నీటికి చన
ఏమోమో నను చేసెనే చెలీ....!
గోపాలుడు, బాలగోపాలుడు
గోపాలుడు, నందగోపాలుడు

గోపిక ; యమునా వాటికి నీటికి చన
యేమేమీ నిను చేసెనే చెలీ....?
గోపాలుడు, బాలగోపాలుడు
గోపాలుడు, నందగోపాలుడు

రాధ : వాటముమాని, నా చెయిలాగెనే
పయ్యెద జారే, బానా తూగే
కన్నుల కసరుచు "ఊం హుం" అంటే
నాదెస చూసి నవ్వెనె కొంటె ॥య॥

రాధ : "తొలగి పోరా, నాదారి, తుంటరి!" అంటినే
గోపికలు : కులుకులాడి గనినా వాడేల విడునే....
రాధ : "గోపాలా! నీ వేషాలు నాతోకాదు" పొమ్మంటే,
గోపికలు : కోణంగి గున్నడే నీమాట లెన్నడే....
రాధ : చిలిపి నవ్వుల నల్లనివాడు,
నిలువరించే నా జడలాగే.... ॥య॥

రాధ : పిచికారి నించెనే చీరెచెరగు తడిపెనే
"విజయమ్మా నీదెలే, నన్ను విడువ"మంటినే....
"చెలికాడా? నీ వాడను కానా....?' అని జాణా
చేరీ నన్ను గోమూ సేయ, మైమరచి పోయితిని
—నేనో చెలియా...!
గోపికలు : హొయ్! జీవితమె ధన్యమైపోయే చెలియా....!

5. సరస :

గాలివలెతేలి విరిబాలవలె సోలి -
ఈలీల పరుగేల ఓ బేలమనసా
తామె దయచేయువారు, దయచూడలేర....
దరిచేర రార, తమీ వెలార
నయగారాలతో, నీదుకోరిక దీర
నిను మురిపించర? ఓరిమి వహించవే ॥ఈ॥

దూరదేశాల చదివి చనుదేరు ఘనులే
కనలేర జాలి, చెలి విరాళీ
నిండు నెలరేనిలో మరిమాకుల నీడ. ఇక
మనిమేములే పావురాల జోడుగా ॥ఈ॥

6. బృందగానం (నృత్యం) :

రూపాయి కాసులోనె వున్నది తమాషా
ఈ పూట వున్నచోట, వుండదు హమేషా....
పాపిష్టి డబ్బులున్నబాధ చెప్పరాదు
బ్రతుకులోన హాయిలేదు, లేదు, లేదు....
ఔనన్నా..! ఔనన్నా..! ఔనన్నా....!
ఔనన్నా..! ఔనన్నా..! ఔనన్నా..!
రూపాయలున్నవారి రూపు, చూపేవేరన్నా..
కోపాలు పెంతురన్న జాలి చూపలేరన్నా...
దోపిడివారి తీరన్నా....!
పైసావున్న భీతి, నీతి, పాపం బండిసున్న
పస్తున్న పేదవారి బ్రతుకే హాయన్నా....! ॥రూ॥

ఉండదు కంటికి నిద్దుర . రవంతయు
గుండియలోన నిండు - అశాంతియే....
స్థిరముకాని, గుణములేని డబ్బే వోజబ్బు, ఉబ్బొద్దు సిరులకు!
పైసావున్న భీతి, నీతి, పాపం బండిసున్నా...!
పస్తున్న పేదవారి బ్రతుకే హాయన్నా...! ॥రూ॥

7. ఆనంద్, మోహన్ [కవాలీ)

సాకి : ధనమూలమురా జగము, ధనమే జయసాధనమురా....
ధనమే నీ గౌరవము కొలిచే కొలమానమురా....
పైసా కలవాడే ధరలో పరబ్రహ్మరా...
ధనములేని మానవుడు తోలుబొమ్మరా....

చరణం : నీ పాకెట్‌లో రూకుంటే పరువు నీదేరా
ఈలోకంలో నీకెదురు ఎవరు లేదురా...!

సా డబ్బులేనివాడు దుబ్బుకి కొరగాడురా భాయీ అబ్బాయీ....
ఆ డబ్బే అన్నిజబ్బులకు అబ్బురమైన మందురా....!

చరణం : బంగారుగల గాడిదకే కలదు ఘరానా....
నిరుపేదైన రాజునకు లేదు ఠికానా....

సాకీ : ఒకనాడు లైలా నాన్నతో అన్నాడు మజ్నూ జాలిగా....
వలచాను "మాఁవాఁ....!" నేను లైలాను మనసారగా..
ఆమాట వినగానే లైలా నాన్నకు వచ్చింది - ఏమిటి..?
చెప్పాడు కోపంగా మీసం దువ్వి..!
చరణం : చేత కాసుంటే లైలాను పెళ్ళిచేసుకో
కాసు లేకుంటే ఆశమాని నోరుమూసుకో..! ॥నీపా॥

8. మూర్తి అండ్ అమృతం :

అమృ : తీయనీ ఈనాటి రేయి హాయిని కొలిపెనే...!
మూర్తి : మాయని అందాలు చిందే మాధురి తెలిపెనే...!
వెన్నెలబయలా, వెలిగే నదిగో పన్నెలతారా భామా....!
కిలకిల రాగాలేమో, ఆకులుకు సిగారాలేమో...!

అమృ : వలపించు చెలుని, కనినా చాన
పులకించు నా విధాన,
మూర్తి అండ్ అమృ :
కదలించి- విరుల, కౌగిలింత
పొదివేను చిరుగాలి ॥తీ॥
అమృతం : పూవులలోన తేనెలసోన
నవీన శోభ వరించె, ఆనందమావరించె....!
మూర్తి : లేమావినున్న కోయిల కన్నె
ప్రేమకథా వినుపించె
అమృతం : నా మనసు పాలించు రాజా..!
నా మాట ఆలించే..

9. అమృతం అండ్ సంగీత మాష్టర్ :

ఓ యువతీ - మోహనమూర్తీ....
నీ ప్రియసఖి చేరఁగ రారా....!

10. శాంత [నృత్యం]

చిన్నారి దానరా....! నిన్నేలు జాణరా...!
కన్నార చూడరా..

నాకన్న సుందరి లోకాన లేదురా
చేరనీయరా ఓ...భోగాల యేలికా..!
సరసాలకు ఇది సరివేళరా
రారా తపోధన నన్నేలరా..
నీ వేసము, నా కోసమే..
నీ వాసించె బ్రహ్మానందం
నేనే రాజా....!
రారా నా రాజా..!
చేకోరా రాజా....!

11. అమృతం :

ఉన్నారున్నారు, నరులున్నారు..!. యీ లోకంలో..
తరతరాలుగా, రకరకాలుగా తమదారీ, తీరే వేరుగా ॥ఉ॥
పరువులు గల పెదవారు, గుణములేని గొప్పలవారు
కలిమీ లేమీ, సుళ్లు తిరిగేవాగులో గరికల్లాగా ॥ఉ॥
వాకిలి కాచీ, మెచ్చులు పలికే కాకారాయులు కొందరు
వేషాల్ వేసి, లోకుల మోసం చేసేవారు కొందరు
పరపీడన కోసం వెంపరలాడే వీరులు, మహనీయులు ॥ఉ॥
మాయామార్మం నెతని చిందానిని,
మంచిగ చేతదీసి, చేతిలో చేయివేసి,
ఆ మాటే మరిచావా ఎగబాటే మరిచావా
ఇటు జాలీమాలీ వంచన చేసే
ఈ సరి మగధీరులు— ॥ఉ॥

శుభం

టెక్నీషియన్స్

కథ :	సి. యస్. అన్నాదురై, ఎం. ఏ.,
పాటలు, మాటలు :	సముద్రాల రాఘవాచార్య
సంభాషణల దర్శకత్వం:	టి. హనుమంతరావు
సంగీతం :	విశ్వనాథన్, రామమూర్తి
నృత్యం :	హీరాలాల్, జోషి, జై శంకర్
ఫొటోగ్రఫీ :	పి. రామస్వామి
ఆడియోగ్రఫీ :	ఎ. గోవిందస్వామి
ఆర్టు :	ఎ. కె. శేఖర్
సెట్టింగ్సు :	యస్. రంగస్వామి
ఎడిటింగ్ :	ఎల్. ఎస్. రామచంద్రన్
మేకప్ :	హరిపాద చందర్, ఎ. వి. రామచంద్రన్
దుస్తులు :	మోతి, రెహమాన్
స్టిల్సు :	బౌనా నత్యం

* అసిస్టెంట్సు *

డైరెక్షన్ :	డి. సార్వభౌమరావు, సయ్యద్ అమానుల్లా
కెమెరా :	ప. జి. నాయర్, ఎస్. నటరాజన్
సౌండు :	పి. ఎన్. నరసింహన్, ఎం. ఎస్. మణి
ఎడిటింగ్ :	సి. ఎన్. షన్ముగం
మేకప్ :	సి. ఎస్. సుందరేశన్, ఆర్. పద్మనాభన్
లేబరేటరీ :	జూపిటర్ లేబరేటరీస్, మద్రాసు
రికార్డింగ్ :	ఆర్. సి. ఏ. సౌండు సిస్టం
ప్రొడ్యూసర్ :	ఎం. సోమసుందరం
స్టూడియో :	నెప్ట్యూన్ స్టూడియోస్ లిమిటెడ్, మద్రాసు

★

డైరెక్టర్ :

సి. పి. దీక్షిత్.

★

రాజశ్రీ పిక్చర్సు లిమిటెడ్ వారి విడుదల,

శ్రీ పద్మనాభ ప్రింటింగువర్క్సు, విజయవాడ - 2